# చలిగాలి వేడేల చల్లీనె కప్పురపు

ప: చలిగాలి వేడేల చల్లీనె కప్పురపు - మలయజము తానేల మండీనే

చ: పాపపు మనసేల పారీనే నలుగడల చూపేల నలువంక జూచీనే

తాపపుమేనేల తడవీనె పూవింటి - తూపేల చిత్తంబు దూరీనే

చ: వాయెత్తి చిలుకేల వదరీనె పలుమారు కోయిలలు దామేల గొణగీనే

రాయడికి నలులేల రాసీనె మాతోను కాయజుడు తానేల కసరీనే

చ: ఏకాంతమునసేల యెదురైతినే తనకు లోకాధిపతికేల లోనై తినే

చేకొనిదె మన్నించె శేషాద్రివల్లభుడు పైకొనిదె మమ్మేల పాలించెనే

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla